APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 56 గుంటూరు, గురువారం 06- 11 - 2025 పేజిలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



## స్థానిక ఎన్నికల్లో కొత్త నాయకత్వం

# యువతరానికి ప్రోత్సాహం

**అమరావతి, నవంబర్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :**యువత, మహిళల ఆకాంక్షలు అర్థం చేసుకుని, అందుకు తగ్గట్లుగా పని చేయాలని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలకు సూచించారు. కొత్తతరం ఆలోచనలకు అనుగుణంగా పని చేయటం అలవాటు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాలకు హాజరు కావాలని, చట్టసభల్లో జనం గొంతుక వినిపించాలని ఆయన స్పష్టం చేశారు.భరోసా కల్పించాలి: జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? శనివారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. మూడు గంటలపాటు సుదీర్ఘంగా సమావేశం సాగింది. పరిపాలన, రాజకీయపరమైన అంశాలపై పవన్ మాట్లాడారు. ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ అయిదు నియోజకవర్గాల చొప్పున బాధ్యత తీసుకొని పార్టీ శ్రేణులతో మమేకం కావాలని, జన సైనికులు, వీర మహిళలకు భరోసా కల్పించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కల్పిస్తున్న రహదారుల కల్పన, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించాలని, కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియచేయాలని సూచించారు.జనసేన శాసన సభ పక్షం నుంచి 6 కమిటీలు నియమించారు. ఆరు వారాల్లోగా ఆయా కమిటీలు నివేదికలు అందించాలన్నారు. జనసేనకు అండగా నిలిచిన మిలీనియల్స్, 'జెన్ జీ'తరంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ, చర్చిస్తూ ఉండాలని అప్పుడే ఈతరం వారి రాజకీయ, సామాజిక ఆలోచనలు అర్థం అవుతాయని వివరించారు.

ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన, రహదారుల నిర్మాణం, అభివృద్ధి, రక్షిత తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, డంపింగ్ యార్డుల ఏర్పాటు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీటికి అవసరమైన ప్రాజెక్టులు సాధన, నిధుల సమీకరణపై ప్రతి శాసన సభ్యుడు అధ్యయనం చేసి ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. రుషికొండ ప్యాలెస్?ను నిర్దిష్ట కాల వ్యవధిలో వినియోగంలోకి తీసుకురావడం చాలా అవసరమని తెలిపారు. నియోజకవర్గాలలో ఉన్న ప్రధాన సమస్యలపై అధ్యయనం చేసి, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వాటిని చర్చించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

# పీఎంతో ఛాంపియన్స్



**ఢిల్లీ: నవంబర్ 05 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :**భారత అమ్మాయిల జట్టు తొలిసారి ప్రపంచ కప్ సాధించి చరిత్ర సృష్టించింది. క్రికెట్ అభిమానులకు ఎంతో సంతోషాన్ని పంచింది. ఈ నేపథ్యంలో భారత మహిళల క్రికెట్ జట్టు మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు ఆదివారం దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి ఐసీసీ ట్రోఫీని నెగ్గిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మహిళా జట్టును ప్రధాని అభినందించారు

52 సంవత్సరాల మహిళా క్రికెట్ ప్రపంచ కప్ చరిత్రలో తొలిసారి ట్రోఫీ గెలుచు కున్న హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టును ప్రధాని మోదీ అభినందించారు. వరుసగా మూడు పరాజయాలు ఎదుర్కొన్న తర్వాత అమోఘంగా పుంజుకుని టైటిల్‌ను సాధించడాన్ని ప్రధాని ప్రశంసించారు. భారత క్రికెట్ చరిత్రలో ఇది గొప్ప విజయం అని అభివర్ణించారు. జట్టులోని ఒక్కో సభ్యురాలితో ప్రధాని ముచ్చటించారు. ఆటకు సంబంధించి పలు విషయాల గురించి వారితో చర్చించారుఈ సందర్భంగా ప్రధానికి జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 'నమో' అని ఉన్న జెర్సీని అందజేశారు ఇక, ఫిట్ ఇండియా సందేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని క్రికెటర్లను ప్రధాని కోరారు. పెరుగుతున్న ఊబకాయం సమస్య గురించి ఆయన చర్చించారు. పాఠశాలలకు వెళ్లి అక్కడి యువతను ప్రోత్సహించాలని సూచించారు. కాగా, అంతకు ముందు ఢిల్లీ చేరుకున్న మహిళా జట్టుకు హోటల్‌లో డ్రమ్స్, పూలతో ఘన స్వాగతం లభించింది. ప్లేయర్లు, కోచ్ అమోల్ మజుందార్ కేక్ కట్ చేసి విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

# గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు

## సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు





**అమరావతి, నవంబర్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రతిష్ఠాత్మక డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గౌరవం.. చట్టం, న్యాయం, ప్రజాసేవలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సీఎం చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ ఎక్స్ ఖాతాకు గవర్నర్ ఏపీ అంటూ ట్యాగ్ చేసి.. ఈ పోస్ట్ చేశారు.బుధవారం హుబ్లీలోని నవనగర్‌లో కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం.. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ చేతుల మీదగా డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతోపాటు యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్ పని చేశారు. ఆ పదవి నుంచి రిటైర్ అయిన తర్వాత ఏపీ గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు.

# జగన్ పర్యటన అట్టర్ ఫ్లాప్: మంత్రి కొల్లు రవీంద్ర

**కృష్ణా నవంబర్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** జిల్లాలో మాజీ సీఎం జగన్ పర్యటన పూర్తిగా విఫలమైందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పర్యటించిన ప్రాంతాల్లో రైతులు కనిపించలేదని, పక్క గ్రామాల నుంచి రైతులను తెప్పించి పబ్లిసిటీ స్టంట్లు చేశారని విమర్శించారు. తుపాను వచ్చి తొమ్మిది రోజుల తర్వాత పరామర్శ పేరుతో రాజకీయ డ్రామా సృష్టించారని, ఆయన మాటల్లో నిజం లేదని, కేవలం ప్రభుత్వంపై బురదజల్లేందుకే ప్రయత్నించారని పేర్కొన్నారు.

# ఉన్నత విద్యపై మంత్రి లోకేష్ స్పెషల్ ఫోకస్..

**అమరావతి, నవంబర్ 05 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఉన్నత విద్యపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా ఉన్నత విద్యపై ఏపీ సచివాలయంలో మంత్రి లోకేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు మంత్రి లోకేష్. యూనివర్సిటీలకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్‌ను రూపొందించాలని దిశానిర్దేశం చేశారు మంత్రి లోకేష్. ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళిక ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐటీఐలు, యూనివర్సిటీలను నవంబరులోగా పరిశ్రమలతో అనుసంధానించాలని సూచించారు. కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలని ఆజ్ఞాపించారు. యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు మంత్రి లోకేష్.ఈనెల 27వ తేదీన సింగపూర్‌కు ఉత్తమ



ఉపాధ్యాయులు వెళ్తారని స్పష్టం చేశారు. డిసెంబర్ 5వ తేదీన మెగా పీటీఎంకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పాఠశాలల్లో పరిశీలనకు డీఈఓలు, ఎంఈఓలు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందేనని మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీ చేశారు

## వైసీపీకి.. హోంమంత్రి

# స్ట్రాంగ్ వార్నింగ్

**అమరావతి, నవంబర్ 05 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** కూటమి ప్రభుత్వంపై తప్పుడు వార్తలు రాయ డంపై సాక్షి మీడియా, వైసీపీ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సాక్షి పత్రికలో ప్రైవేట్ స్కూల్ బాలికపై లైంగిక దాడి అని వార్త ఇచ్చారని.. అదే వార్తపై ఇవాళ(బుధవారం) బాలిక కాదు.. వివాహిత అని రాశారని మండిపడ్డారు. ఆ తర్వాత కూడా వైసీపీ ట్విట్టర్ హ్యాండిల్‌లో బాలికపై లైంగిక

2 లో



# విజయవాడలో 'వసంతం-2025' చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం

**అమరావతి, నవంబర్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :**విజయవాడ నగరంలోని ఎంజీ రోడ్డులో ఉన్న శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో ఏర్పాటు చేసిన 'వసంతం-2025' చేనేత, చేతివృత్తుల ప్రదర్శనను రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ బుధవారం ప్రారంభించారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సహజ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' అనే నూతన చేనేత బ్రాండ్‌ను ఆవిష్కరించారు.ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు, చేతివృత్తుల వారు రూపొందించిన ఉత్పత్తులను 70కి పైగా స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం మంత్రి లోకేశ్ అక్కడి స్టాళ్లను సందర్శించి, ఉత్పత్తులను పరిశీలించారు. కళాకారులతో మాట్లాడి వారి నైపుణ్యాన్ని అభినందించారు.దీనిపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించాను. మన కళాకారుల ప్రతిభ అద్భుతంగా ఉంది. ప్రకృతి సహజసిద్ధ రంగులతో తయారుచేసిన



'కొత్తూరు వసంత వర్ణ' బ్రాండ్‌ను ఆవిష్కరించడం ఆనందదాయకం" అని తెలిపారు. చేనేత కళకు, చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## వైసీపీకి.. హెూంమంత్రి అనిత స్ట్రాంగ్ వార్నింగ్

దాడి అని ఎందుకు ప్రచారం చేస్తున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇవాళ(బుధవారం) ఏపీ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు హెూంమంత్రి అనిత. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాటపై కూడా వైసీపీ తన ట్విట్టర్ ఖాతాలో కూడా కల్పిత వార్తలు రాసిందని ధ్వజమెత్తారు. బాలికల మాన ప్రాణాలు, చావుల మీద ఎందుకు ఇలాంటి పోస్టులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సద్విమర్శలు చేయాలి.. కానీ అబద్ధపు ప్రచారాలు వద్దని హితవు పలికారు. ప్రతి అంశంలోనూ సాక్షి, వైసీపీలు గోతికాడ నక్కలులాగా ఎదురుచూస్తున్నాయని ఎద్దేవా చేశారు. చాలా సెన్సిటీవ్ అంశాలకి సంబంధించి వైసీపీ, సాక్షి మీడియా తప్పుడు వార్తలు రాయడంపైన తాము చర్చించామని పేర్కొన్నారు. తప్పుడు వార్తలు రాస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెూంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు.

## నాన్న లేకుంటే ఈ జన్మ లేదు.



**బిక్కవోలు క్రైం కౌంటర్ నవంబర్ 5** నాన్న లేకుంటే ఈ జన్మ లేదని, ఆయన ఋణం తీర్చుకోలేనిదని కుతుకులూరు గ్రామానికి చెందిన స్వర్గీయ సత్తి భాస్కర రెడ్డి కుమారుడు శ్రీనివాస రెడ్డి కుమార్తె సత్య వేణి అన్నారు. కార్తీక పౌర్ణమి రోజున భాస్కరరెడ్డి స్వర్గస్తులయ్యారు. అదే రోజు ప్రతీ సంవత్సరం ఆయన ఆత్మ శాంతి కోరుతూ శ్రీనివాసరెడ్డి సత్య వేణి లు సేవా కార్యక్రమం లు నిర్వహిస్తూ వుంటారు. ఈ రోజు బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రి తమకు ఏ లోటు లేకుండా ఎంతో గారాబంగా పెంచారని,నేటికీ ఆయన నేర్పిన దారిలోనే నడుస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన అన్నదానం లో సుమారు 40మంది నిరుపేదలు ఆకలి తీర్చుకొని అన్నదాత సుఖీభవ అని భాస్కర రెడ్డి కి నివాళులు అర్పించారు. తమ తండ్రి పట్ల గౌరవం, ప్రేమ తో ఈ అన్నదానకార్యక్రమం చేపట్టి అందరికి ఆకలి తీరుస్తన్న శ్రీనివాసరెడ్డి, సత్య వేణి కుటుంబాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తారని ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి చెబుతూ స్వర్గీయ భాస్కర రెడ్డి ఆత్మ శాంతి కోరుతూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.
స్వర్గీయ భాస్కరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన భార్య అచ్చియ్యమ్మ, కోడలు హంస రాణి,మనుమరాలు రేష్మ,, మనుమడు భాస్కరరెడ్డి, కుమార్తె పులగం సత్య వేణి, అల్లుడు రామ కృష్ణా రెడ్డి మనుమడు భరద్వాజరెడ్డి, మనుమరాలు అంజనీ పూర్ణిమలు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## రైతులతో ముఖ ముఖి..!

**మండల కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు..**
**అతీతక్కువ కాలంలో ప్రజల మన్ననలు పొందుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా..**



**ఏపీ, పల్నాడు జిల్లా,నవంబర్ 05(బ్యూరో చీఫ్ సల్మాన్):** జిల్లాలో ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కృతిక శుక్లా ప్రజలలో మమేకం అవుతు మన్ననలు పొందుతున్నరు అలాగే అధికారుల కార్యాలయాలు తనిఖీలు చేస్తూ పనితిరూ పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నరు.
బుధవారం నాడు జిల్లాలోని ఆచంపేట మండలం లో రైతులతో ముఖాముఖీ నిర్వహించి వారి కష్ట సుఖలను అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ కృతిక. అనంతరం పంట పొలాల్లో రైతు కూలీలతో కలిసి కలువు తీశారు. గ్రామాల్లో కనీసం 10మంది రైతులు సేంద్రియ పద్దతిల్లో పంట పండించేలాగ వారికీ అవగాహనా తోపాటు శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. అనంతరం రాజుపాలెం మండల%శీ% తహశీల్దార్ మరియు ఐ.సి.డి.ఎస్ (ప్రాజెక్ట్) కార్యాలయాలను ఆకస్మిక తనిఖీలు చేశారు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేసేందుకు అధికారులందరు కృషి చేయాలని కలెక్టర్ వారిని సూచించారు.

# నేడు కొమ్మాలపాటి శ్రీధర్ పుట్టినరోజు

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ నవంబర్ ఆరు గురువారం అనగా నేడు పుట్టినరోజు . ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అన్నారు . మంచి మనిషి, పేదల ఆరాధ్య దైవం , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొమ్మలపాటి కుటుంబం ఆయన కలకాలం వర్ధిల్లాలని ముందుగానే అభిమానులు అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలియజేశారు .



# అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టండి.



**అమరావతి, నవంబర్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు పవన్ కల్యాణ్. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్.
తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పవన్ కల్యాణ్ పర్యటన... ఈనెల 8, 9వ తేదీల్లో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించనున్నారు. 8వ తేదీ తిరుపతి జిల్లా పరిధిలోని ఎర్రచందనం డిపోని సందర్శిస్తారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో ఎర్రచందనం అక్రమ రవాణా, స్మగ్లింగ్ నిరోధంపై టాస్క్‌ఫోర్స్, అటవీ శాఖ అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం పాల్గొంటారు. అలాగే, ఈనెల 9వ తేదీ పలమనేరులోని కుంకీ ఏనుగుల క్యాంపును సందర్శిస్తారు. కుంకీ ఏనుగుల సంరక్షణతోపాటు... ఏనుగులు, మనుషుల మధ్య సంఘర్షణ నియంత్రణకు అనుసరిస్తున్న నూతన సాంకేతిక విధానాలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలిస్తారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

# వైసీపీ ఎంపీ పిల్‌పై ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం

**అమరావతి, నవంబర్ 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** వీఆర్‌లో ఉన్న పోలీస్ అధికారులకు జీతాలు రావడం లేదని వైసీపీ ఎంపీ గురుమూర్తి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిల్ వేశారు. ఎంపీ గురుమూర్తి వేసిన పిటిషన్‌పై ఇవాళ(బుధవారం) చీఫ్ జస్టిస్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయస్థానం పలు ప్రశ్నలని ఎంపీకి సంధించింది. పోలీస్ సేవలను ఎక్కడ వినియోగించుకోవాలో పోలీసు శాఖకు బాగా తెలుసని చెప్పుకొచ్చింది. పోలీసులకు ఫలానా విధులని అప్పగించాలని తాము ఎలా ఆదేశించగలమని ధర్మాసనం ప్రశ్నించింది. జీతాలు రాకుంటే ఆ పోలీసులే నేరుగా కోర్టును ఆశ్రయించవచ్చు కదా..? అని అడిగింది. పోలీసుల తరపున వైసీపీ ఎంపీ గురుమూర్తి ఎలా పిల్ దాఖలు చేస్తారని ప్రశ్నించింది. వీఆర్‌లో ఉన్న పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలను లేవనెత్తుతూ పోలీస్ అధికారుల సంఘం లేదా జీతాలు అందని పోలీసులు ఎవరూ తమను ఆశ్రయించలేదని హైకోర్టు గుర్తు చేసింది. మార్గదర్శకాలు అమలు చేయకుంటే కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించే అధికారం తమకు లేదని పేర్కొంది ధర్మాసనం. అయితే, పేద, అణగారిన వర్గాల గొంతుకను వినిపించేందుకే పిల్ వేసినట్లు వైసీపీ ఎంపీ గురుమూర్తి హైకోర్టుకు తెలిపారు. పోలీసులు ఆ నిర్వచనం పరిధిలోకి రారని తేల్చిచెప్పింది. సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు తగిన వేదికను




ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. ఈ నేపథ్యంలో పిల్‌ను కొట్టివేసింది ధర్మాసనం. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఏపీలో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు.. ఆరుగురు అరెస్ట్



కడప, నవంబరు5 ఆన్‌లైన్ యాప్ ద్వారా బెట్టింగ్నిర్వహిస్తున్న ఓ ముఠా గుట్టు రట్టు చేశారు కడప జిల్లా పోలీసులు . పొద్దుటూరులో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కి పాల్పడుతున్న ఆరుగురు బెట్టింగ్ ముఠా సభ్యులని ఇవాళ(బుధవారం) అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో బెట్టింగ్ ముఠా సభ్యులపై బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. ఆరుగురు క్రికెట్ బుకీల దగ్గరి నుంచి రూ. 6.28 లక్షల నగదు, 8 మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పాస్ బుక్‌లని స్వాధీనం చేసుకున్నారు కడప జిల్లా పోలీసులు. ఈ కేసుకి సంబంధించిన వివరాలను మీడియాకు కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ వెల్లడించారు. బెట్టింగ్ ముఠా సభ్యులని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించారు. పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. భారీగా ఫేక్ కరెంట్ బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయిస్తూ బెట్టింగ్ వెబ్‌సైట్‌కు లింక్ చేసి, క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఆర్థిక నేరాలకు బెట్టింగ్ ముఠా సభ్యులు పాల్పడుతున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన వెబ్‌సైట్, యాప్‌లపై గట్టి నిఘా ఉంచామని కడప ఎస్పీ వార్నింగ్ ఇచ్చారు. బెట్టింగ్ నిర్వాహకులు ఎంతటి వారైనా తమ నిఘా నుంచి తప్పించుకోలేరని కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు.

## రాష్ట్రం నుంచి జగన్‌ను తరిమికొట్టాలి..




విజయవాడ: మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని.. అలాగే జగన్‌కూ సూపర్ చెక్ పెట్టబోతున్నామని చెప్పారు. జగన్‌కు అధోగతి తప్పదన్నారు. జగన్ బతుకును ఘోరం చేస్తామంటూ ధ్వజమెత్తారు. ప్రజలే ఛీ కొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని విమర్శించారు. భారతి రెడ్డి రూ.400 కోట్లు బంగారం కొన్నారని గుర్తు చేశారు.రాష్ట్రంలో జగన్.. భారతి రాజ్యాంగాన్ని అమలు చేశారని ఆదినారాయణ రెడ్డి ఆరోపించారు. పులివెందుల ఎన్నికలలో జగన్‌ను ప్రజలు తరమికొట్టారని పేర్కొన్నారు. బడ్జెట్ అంటే అక్షయపాత్ర కాదు.. కల్పతరువు కాదు.. ఆ మాత్రం తెలియకుండా జగన్ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గూగుల్ డేటా సెంటర్ వస్తే జగన్ ఓర్వలేక పోతున్నారన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎంతోమంది పాత్ర ఉందని చెప్పారు. అసలు దోషులు దాగి ఉన్నారు.. వారికోసం సీబీఐకి కేసు అప్పగించాలని సూచించారు. వైఎస్ వివేకానంద రెడ్డిని తాను, బీటెక్ రవి, సతీష్ రెడ్డి కలిసి చంపామని వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

లిక్కర్ కేసులో కూడా జగన్ రెడ్డి పాత్ర ఉందని ఆదినారాయణ రెడ్డి ఆరోపించారు. జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. అప్పులు, తప్పులు, పెద్ద గొప్పలు.. ఇదే జగన్ తీరు అని ఎద్దేవా చేశారు. ఉద్యోగులతో టాయిలెట్‌లు కడిగించారు, మద్యం అమ్మించారని.. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదన్నారు. మూడేళ్లల్లో ఏపీ అభివృద్ధి ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరూ చూస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఏపీకి పట్టిన దరిద్రం జగన్ అని ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. రాష్ట్రం నుంచి జగన్‌ను పూర్తిగా తరిమికొట్టాలన్నారు. మేకపాటి రాజమోహన్ రెడ్డి మాటలు చూసి అయినా వైసీపీ నేతలు సిగ్గు తెచ్చుకోవాలని హితవు పలికారు. జగన్‌తో పాటు అనేక మంది జైలుకు పోవడం ఖాయమని స్పష్టం చేశారు. అవినాష్ రెడ్డి త్వరలోనే జైలుకు వెళ్తారన్నారు. ఈ రాష్ట్రం సర్వనాశనం కావాలనేదే జగన్ ఆకాంక్షని విమర్శించారు.

ప్రజల్లోనే కాదు, చెల్లెళ్లతో కూడా జగన్ ఛీ కొట్టించుకున్నారని ఆదినారాయణ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు డబ్బులు, పదవి ఉంటే చాలు... ధర్మం, న్యాయం అవసరం లేదని ఆరోపించారు. అందుకే పద్దతి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ధర్మ సంస్కృతి కూటమి ప్రభుత్వానిది... ధర్మ వికృతి జగన్ ది అని విమర్శించారు. మోదీ మూడు సార్లు ప్రధాని కావడంతో మన దేశానికి విశ్వఖ్యాతి దక్కిందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## తుంగభద్రనదిలో అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్లు

**అనుమతుల్లేకుండా దోచేస్తున్న అక్రమార్కులు**

**కన్నెత్తి చూడని మైనింగ్, రెవెన్యూ అధికారులు**

**పని చేయని సీసీ కెమెరాలు**



కౌతాళం, నవంబరు 5 మండలంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నదిలో ఇసుకను అక్రమార్కులు తోడేస్తున్నారు. ఎలాంటి అనుమతుల్లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఇసుకాసురులు. మండలంలో నదిచాగి, గుడికంబాలి, మరళి గ్రామాల్లోని ఇసుక రీచ్‌లకు ప్రభుత్వ అనుమతులున్నా ప్రస్తుతం నదిలో నీరు ఉండటంతో ఇసుక రీచ్‌ల నుంచి తాత్కాలికంగా ఇసుక తరలింపును నిలిపి వేశారు.

రోడ్లు గుంతలమయంగా మారి..ట్రాక్టర్ల ద్వారా ఇసుకను నిత్యం తరలిస్తుండటంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సి మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు మాముళ్ల మత్తులో ఇటువెపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టినా అది నిజమైన లబ్దిదారులకు అందడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

దూరం పెరిగే కొద్ది..

ట్రాక్టర్ ఇసుక కావాలంటే 20-30కిలోమీటర్ల దూరానికి రూ.3వేల నుంచి రూ.5వేలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుంది. దూరం పెరిగేకొద్ది ఇసుక మరో రేటు ఉంటుంది. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు నదితీర ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఇసుక అక్రమ రవాణాదారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నీరు తక్కువ ఉన్న ప్రదేశంలో..నదిచాగి రీచ్ వద్ద నదిలో నీరు తక్కువ ఉన్న ప్రదేశంలోకి నిత్యం వందల సంఖ్యలో ట్రాక్టర్‌ల ద్వార ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్‌కు రూ.800నుంచి రూ.1000 ప్రకారం వసూలు చేస్తూ అక్రమాలకు తెరలేపారు. ఇక్కడ నుంచి మండలంలోని ఇతర గ్రామాలతో పాటు కోసిగి, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాలకు ట్రాక్టర్ల ద్వార రవాణా చేస్తున్నారు. నదిచాగి వద్ద ఉన్న తుంగభద్ర నది నుంచి కాత్రికి, పొదలకుంట, సుళేకేరి మీదుగా కౌతాళం ఆదోని మండలాలకు, నదిచాగి హల్వి మీదుగా కోసిగి, ఎమ్మిగనూరుకు నిత్యం వందల సంఖ్యలో ఇసుకను తరలిస్తున్నారు.కేసులు నమోదు చేస్తాంఇసుక తరలింపుపై తహసీల్దార్ రజినీకాంత్ రెడ్డిని వివరణ కోరగా ప్రస్తుతం నదిలో నీరు ఉండటంతో ఇసుక తరలింపును నిలిపివేశామన్నారు. ఎవరైన అనుమతులు లేకుండా నది నుంచి ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# ఏసీబీ సోదాలు

**జిల్లాలోని మూడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 11 నుంచి రాత్రి 7 గంటల వరకూ నిర్వహణ**

**అనంతరం సబ్ రిజిస్ట్రార్‌లను, డాక్యుమెంట్ రైటర్లను తమ కార్యాలయానికి తీసుకువెళ్లి వాంగ్మూలాలు నమోదు**

**సూపర్ బజార్ (ఆర్‌వో), పెదగంట్యాడ కార్యాలయాల్లో నగదు దొరికినట్టు ప్రచారం**

**వివరాలు వెల్లడించని అధికారులు**

**తనిఖీలతో నిలిచిన రిజిస్ట్రేషన్లు**

**నేడు కూడా కొనసాగింపు**



అవినీతి నిరోధక శాఖాధికారులు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. జిల్లాలోని సూపర్‌బజార్ (ఆర్‌ఓ) కార్యాలయం, మధురవాడ, పెదగంట్యాడల్లో తనిఖీలు చేశారు. ఉదయం 11 గంటలకు వెళ్లిన ఏసీబీ అధికారులు రాత్రి ఏడు గంటల వరకూ అక్కడే ఉన్నారు. ఆ తరువాత సబ్ రిజిస్ట్రార్లను, కొంతమంది డాక్యుమెంట్ రైటర్లను, వారి సహాయకులను ఏసీబీ కార్యాలయానికి తీసుకువెళ్లారు. రాత్రి తొమ్మిది గంటల వరకూ అక్కడే ఉంచి స్టేట్‌మెంట్లు నమోదు చేసుకున్నారు. ఈ తనిఖీలు గురువారం కూడా కొనసాగే అవకాశం ఉంది. ఈ సోదాల సమాచారం అధికారులు అత్యంత రహస్యంగా ఉంచారు.

కొంతమంది వద్ద డబ్బులు?

ఏసీబీ తనిఖీలలో కొందరి వద్ద నగదు లభ్యమైందని ప్రచారం జరుగుతోంది. సూపర్ బజార్ కార్యాలయంలో రూ.10 వేలు, పెదగంట్యాడ కార్యాలయంలో రూ.2 లక్షల వరకూ దొరికిందని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ మొత్తం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బంది వద్ద కాకుండా అక్కడకు రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన డాక్యుమెంట్ రైటర్లు, వారి సహాయకుల వద్ద లభించిందని సమాచారం.

ఎప్పుడూ వారి వద్దే నగదు


సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వివిధ పనులు చేయించడానికి డాక్యుమెంట్ రైటర్లు దళారులుగా ఉంటున్నారు. ఎవరైతే ఆస్తిని కొంటున్నారో...వారికి ముందే ఎంత ఖర్చు అవుతుందో చెబుతారు. ఆస్తి విలువపై రిజిస్ట్రేషన్ చార్జీలు 7.5 శాతం చెల్లించాలని, కార్యాలయం ఖర్చులకు ఆస్తిని బట్టి రూ.10 వేలు నుంచి రూ.20 వేల వరకు అదనంగా తీసుకుంటారు. అందులో డాక్యుమెంటేషన్ చార్జీల కింద సగం మినహాయించుకుని మిగిలినది కార్యాలయం సిబ్బందికి ఎక్కడో బయట అందిస్తారు. ఇది ఆయా కార్యాలయాల్లో జరిగే రొటీన్ వ్యవహారం. ఏసీబీకి భయపడి ఆఫీస్‌లో ఈ వ్యవహారాలను నడపడం లేదు. రిజిస్ట్రేషన్ల సమయంలోనే కక్షిదారుల వద్ద డాక్యుమెంట్ రైటర్లు డబ్బులు తీసుకుంటారు. కొందరు వారి కార్యాలయంలో పెట్టి వస్తే...మరికొందరు నేరుగా జేబుల్లోనే పెట్టుకొని తిరుగుతారు. అందుకని ఏసీబీ అధికారులు డాక్యుమెంట్ రైటర్లను, వారి సహాయకులను కూడా సోదాలు చేశారు. సూపర్‌బజార్ కార్యాలయంలో ఉన్న ముగ్గురిని ఏసీబీ కార్యాలయానికి తీసుకువెళ్లారు.

ఎక్కువ లావాదేవీలే జరిగే కార్యాలయాలపైనే..

సూపర్ బజార్, మధురవాడల్లో ఎక్కువ లావాదేవీలు జరుగుతాయి. రోజుకు ఎలా లేదన్నా 20 నుంచి 30 వరకు డాక్యుమెంట్లు రిజిస్టర్ చేస్తారు. అందుకే ఏసీబీ అధికారులు ఈ కార్యాలయాలను ఎంచుకున్నట్టు సమాచారం. ఏసీబీ అధికారులు వారితో పాటు కొన్ని డాక్యుమెంట్లను, రిజిస్టర్లను కూడా తీసుకువెళ్లారు. విశాఖ జిల్లా రిజిస్ట్రార్ సెలవులో ఉండడంతో అనకాపల్లి జిల్లా రిజిస్ట్రార్‌ను పిలిపించి, వారి ఎదుట స్టేట్‌మెంట్లు నమోదు చేసుకున్నారు. అధికారులను నిర్బంధించడం వల్ల ఆయా కార్యాలయాల్లో లావాదేవీలు పూర్తిస్థాయిలో జరగలేదు. చాలామందిని బయటే ఉంచేశారు.

## తిరుమల ఘాట్‌రోడ్డులో కొండచిలువ!

తిరుమల, నవంబరు5 తిరుమల ఘాట్‌లో భారీ కొండచిలువ రోడ్డు దాటుతూ ప్రయాణికుల కంటపడింది. తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండవ ఘాట్‌రోడ్డులోని వినాయక స్వామి ఆలయ ప్రాంతంలో మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో ఈ కొండచిలువ రోడ్డు దాటింది. ఆ సమయంలో ప్రయాణిస్తున్న కొందరు వాహనదారులు వీడియోను తీసి సోషల్ మీడియాతో పోస్ట్ చేశారు.



# భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి



అద్దంకి, నవంబరు 5కార్తీక పౌర్ణమి సందర్భంగా చినకాశీగా పేరుగాంచిన మణికేశ్వరానికి బుధవారం భక్తులు పోటెత్తారు. గతంలో ఎన్నడూరాని విధంగా భారీ సంఖ్యలో హాజరయ్యారు. మహిళలు కార్తీకదీపాలు వెలిగించుకొని మల్లేశ్వరస్వామిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో మధ్యాహ్నం వరకు భక్తులు బారులుతీరి స్వామి వారిని దర్శించు కున్నారు. సాయంత్రం దేవాలయంలో దీపోత్సవము వైభవంగా నిర్వహించారు. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో నీరు నిండుగా ఉండడం, ఇటీవల వరదల నేపథ్యంలో భద్రతా చర్యలలో భాగంగా దేవాలయం పక్కనే ఉన్న గుండ్లకమ్మ నదిలోని స్నానాలఘాట్‌లను మూసి వేశారు. కొద్దిమంది మహిళలు మాత్రం సమీపంలో గుండ్లకమ్మ నదిలో కార్తీక దీపాలను వదిలారు. దేవ స్థానం ఈవో గుంటుపల్లి వాసుబాబు, సీఐ సుబ్బరాజుల ఆధ్వర్యంలో దేవాలయం వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. అద్దంకి పట్టణంలోని పాత శివాలయం, వేయిస్తంభాలగుడి, కమతేశ్వరాలయంలలో భక్తులు పెద్దసంఖ్యలో పూజలు నిర్వహించారు. కార్తీక దీపాలు వెలిగించారు. దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.బల్లికురవ : మండలంలోని కొణిదెన గ్రామంలో ఉన్న ప్రసిద్ధ బ్రహ్మకుండం కొలనులో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు కార్తీక స్నానాలు చేశారు. సామన్యశకం 11 వ శతాబ్ధపు నాటి కాలం నుంచి ఉన్న బ్రహ్మకుండంలో స్నానాలు చేస్తే పాపాలు హరించుకుపోతాయని ప్రజలకు అపార నమ్మకం ఉంది. దీంతో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు వాహనాలను ఏర్పాటు చేసుకుని బుదవారం తెల్లవారు జాము నుండే బ్రహ్మకుండం వద్దకు చేరుకొని స్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వేల మంది భక్తులు స్నానాలనకు రావడంతో బ్రహ్మకుండం పోటేత్తింది. భక్తులకు ఇబ్బందులు లేకుండా గ్రామస్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు కొలనులో స్నానాలు చేయగానే పక్కనే కుళాయిల ద్వారా కూడా నీటిని అందుబాటులో ఉంచారు. అలానే గ్రామంలో ఉన్న భవాని శంకర స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సాయంత్రం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వల్లాపల్లి గ్రామం వద్ద ఉన్న అడవి పేరాంటలమ్మ దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బల్లికురవ గ్రామానికి చెందిన చిన్నారులు కోలాట ప్రదర్శన ప్రజలను ఆకట్టుకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా పలు గ్రామాలకు చెందిన భక్తులు శ్రీశైలం, కొటప్పకొండలకు బారీగా తరలి వెళ్లారు.

సంతమాగులూరు : కార్తీక పౌర్ణమి పురస్కరించు కొని బుధవారం కొప్పరం గ్రామంలో వేంచేసిన శ్రీ బాల త్రిపురసుందరి త్రిపురాంతకేశ్వర స్వామి వారికి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారికి విశేష అభిషేకాలు చేశారు.

శింగరకొండలో లక్ష తమలపాకుల పూజ

అద్దంకి : శింగరకొండలో పౌర్ణమి సందర్భంగా బుధవారం లక్ష తమలపాకుల పూజ వైభవంగా నిర్వహించారు. వేదపండితులు, పూజారులు లక్ష తమలపాకులతో విశేషంగా అలంకరించారు. ఉభయ దాతలుగా కొల్లూరుకు చెందిన సమ్మెట వెంకటసాయి శ్రీహర్ష, విమలాదేవి దంపతులు వ్యవహరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిష నర్ తిమ్మానాయుడు, ధర్మకర్తల మండలి చైర్మన్ చుండూరి మురళీసుధాకరరావులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పర్చూరు/ కారంచేడు : కార్తీక పౌర్ణమి వేడుకలను పర్చూరు, కారంచేడు మండలాల్లోని ఆయా గ్రామాల్లో భక్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుండే ఆయా శివాలయాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. స్వామివార్ల భక్తిని చాటుకున్నారు. పర్చూరులోని భీమేశ్వరస్వామి, ఉప్పుటూరులోని అమరేశ్వరస్వామి, నూతలపాడులోని శివాలయం, నాగులపాలెంలోని నాగేశ్వరస్వామి ఆలయంతోపాటు, చెరుకూరు గ్రామంలోని అగస్తేశ్వర స్వామివార్ల ఆలయంలో కార్తీకపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా దేవాదాయశాఖ అధికారి దామా నాగేశ్వరరావు సారధ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా పర్చూరులోని షిరిడీ సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన దీపోత్సవం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం పెద్దఎత్తున ఆలయ ప్రాంగణంలో అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా ఆలయా లను విద్యుత్ దీపాలతో ఘనంగా అలంకరించారు. అదేవిధంగా మండలంలోని అడుసుమల్లి గ్రామంలోని గౌరీ శంకర ఆలయంలో కోటి దీపోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.

మార్టూరు : కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి మార్టూరు సమీపంలోని అమరావతి నూలుమిల్లు ఎదురుగా ఉన్న నాగార్పమ్మ దేవాలయంలో 50 కిలోలు కర్పూరంతో అఖండ కర్పూరపు జ్యోతిని వెలిగించారు. భక్తులు జ్యోతిని దర్శించుకొని పులకించారు. మార్టూరు గ్రామానికి చెందిన వసంతరావు ఆర్ధిక సహకారం అందించగా కర్పూరపుజ్యోతిని అర్చకులు వెలిగించారు. మార్టూరు, జొన్నతాళి, ఇసుకదర్శి గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకొని కర్పూరపు జ్యోతిని తిలకించారు. అనంతరం భక్తులకు కమిటి సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఇంకొల్లు : కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలం లోని శివాలయాల్లో భక్తులు బారులుతీరారు. బ్రహ్మముహుర్తంలో వేకుమజామున పుణ్యస్నానాలు ఆచరించి శివాలయాలకు అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# సినిమా



## 40 ప్లస్‌లోనూ తగ్గని క్రేజ్

సినిమా ఇండస్ట్రీలో కొన్ని సార్లు విచిత్రమైన కాంబినేషన్లు సెట్ అవుతుంటాయి. ముఖ్యంగా హీరో, హీరోయిన్ల జోడీ విషయంలో తరచుగా ఇలా జరుగుతుంటుంది. ఒక సినిమాలో హీరోతో కలిసి ఆడిపాడిన హీరోయిన్ మరో సినిమాలో అదే హీరోకు చెల్లెలిగా, అక్కగా లేదా మరో పాత్రలో కనిపించవచ్చు. అలాగే ఒక హీరోకు లవర్‌గా, భార్యగా నటించిన హీరోయిన్.. మరో సినిమాలో మరో హీరోకు అక్కగానో, అమ్మగానో నటిస్తుంది. ఇందులో ఆశ్చర్యపోవాల్సిన విషయమేమీ లేదు కానీ సినిమా ఇండస్ట్రీలో అప్పుడప్పుడు కొన్ని కాంబినేషన్లు చిత్ర విచిత్రంగా ఉంటాయి ఉదాహరణకు ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్న హీరోయిన్ ఒక సినిమాలో ప్రభాస్ తో రొమాన్స్ చేసింది. కానీ మరో సినిమాలో ప్రభాస్ కంటే వయసులో పెద్ద వాడైన హీరోకు తల్లిగా నటించింది. ఆ హీరోయిన్ మరెవరో కాదు లేడీ సూపర్ స్టార్ నయనతార.ప్రభాస్‌తో కలిసి యోగి సినిమాలో నటించింది నయనతార. వినాయక్ తెరకెక్కించిన ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ మూవీ పెద్దగా ఆడలేదు. కానీ ప్రభాస్- నయన తార జోడీకి మంచి మార్కులే పడ్డాయి. ఇక బాలయ్యతో కలిసి సింహా సినిమాలో నటించింది నయనతార. ఇందులో బాలయ్య డ్యూయెల్ రోల్‌లో నటించాడు. ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే బాలకృష్ణకు భార్యగా నటించింది. అలాగే కొడుకు బాలకృష్ణకు తల్లిగా నటించింది. అలా ఈ లేడీ సూపర్ స్టర్ బాలయ్యకు తల్లిగా, ప్రభాస్‌కు జోడీగా నటించింది.కాగా సినిమా ఇండస్ట్రీలో అతి సుదీర్ఘ కాలం పాటు కెరీర్ కొనసాగిస్తోన్న హీరోయిన్లలో నయన తార ఒకరు. 40 ప్లస్ లోనూ అదే అందం, అదే క్రేజ్ తో లేడీ సూపర్ స్టార్ గా వెలుగొందుతోందీ అందాల తార. ప్రస్తుతం చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు సినిమాలో నటిస్తోంది నయన తార. అనిల్ రావిపూడి తెరకెక్కిస్తోన్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే చాలా భాగం పూర్తయ్యింద. మీసాల పిల్ల సాంగ్ కూడా చార్ట్ బస్టర్ గా నిలిచింది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ఈ మెగా మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఈ ముద్దుగుమ్మ చేతిలో ఉన్నాయి.





## పొట్టు మినపప్పు తింటే పుట్టెడు లాభాలు..

పొట్టు మినపప్పు, అనగా గింజ తొక్కు తొలగించకుండా ఉంచిన మినపప్పు. పొట్టు మినపప్పులో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పొట్టు మినపప్పులో ఉండే బి-విటమిన్లు , ఇతర ఖనిజాలు మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఇది మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వలన పొట్టు మినపప్పు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

మినపప్పు అంటేనే పోషకాల గని. వీటిలో ప్రొటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, పాస్పరస్, కాల్షియంతోపాటు ఎన్నో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. మినపప్పులో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీనిని ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల జీర్ణక్రియను మెరుగు పరచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పప్పు కేవలం వంటకాల రుచిని పెంచడం మాత్రమే కాదు.. దీనిని తీసుకోవడం వల్ల బోలెడు హెల్త్ బెనిఫిట్స్ పొందవచ్చు. అందుకే ఈ పప్పును పోషకాల గని అని అంటారు.

డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న వారు.. మినప పప్పుతో చేసిన వంటకాలు ప్రతీ రోజు డైట్?లో చేర్చుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందంటున్నారు. పొట్టు మినపప్పుతో మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని చెబుతున్నారు. పొట్టు తీయని మినప పప్పును తీసుకుంటే మరింత ఎక్కువ ప్రయోజనకరం. ఈ పప్పులో పుష్కలంగా ఉండే ఫైబర్, ప్రొటీన్లతో పాటు ఇతర పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్లో ఉంచడానికి చాలా బాగా సహాయపడతాయంటున్నారు.మినప పప్పులో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను తగ్గించడానికి ఇది చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు. ఈ పప్పు.. కిడ్నీల సంరక్షణకు మరింత మంచిది. మినప పప్పులో సమృద్ధిగా ఉండే కాల్షియం, పాస్పరస్ ఎముకల ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడతాయి. ఇది బరువు తగ్గాలనుకునే వారికి మరింత మంచిది. మినప పప్పు చర్మ సౌందర్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.ఈ పప్పులోని పోషకాలు సన్ టాన్స్, మొటిమలు, ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తాయి. ఈ పప్పుతో జుట్టు సంరక్షణకు మేలు జరుగుతుంది.

పొట్టు మినపప్పు ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే పప్పులలో ఒకటి. ఇది పోషక పదార్థాల్లో సమృద్ధిగా ఉండి ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. పొట్టు మినపప్పులో ఉండే పోషకాలు శరీర కండరాల అభివృద్ధి కోసం అత్యవసరమైన ప్రోటీన్లు సమృద్ధిగా ఉన్నాయి. జీర్ణశక్తి కోసం దీనిలో ఉన్న ఆహార ఫైబర్ ఉపయోగపడుతుంది.

పొట్టు మినపప్పులో ఫైబర్ అధికంగా ఉండడం వలన జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేస్తుంది. పేగుల్లో వ్యర్థాలను సులభంగా బయటకు పంపే విధంగా ఇది సహాయపడుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీనిలో ఉండే క్యాల్షియం, మెగ్నీషియం, ఎముకల ఆరోగ్యానికి పెంపొందిస్తాయి. %దీ% విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఐరన్ అధికంగా ఉండటం వలన రక్తహీనత సమస్యతో బాధపడే వారికి ఇది మంచిదిగా పనిచేస్తుంది. గర్భిణీ స్త్రీలు కూడా దీనిని తీసుకోవడం వల్ల ఉపయోగాలు పొందవచ్చు.



## క్యారెట్ జ్యూస్‌తో ఖతర్నాక్ బెనిఫిట్స్.

శీతాకాలంలో క్యారెట్ జ్యూస్ తాగడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. క్యారెట్ జ్యూస్ కళ్ళు, చర్మం, గుండె, కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీనిలోని బీటా-కెరోటిన్, విటమిన్ ఎ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. శీతాకాలపు ఎండలో ఆరోగ్యకరమైన పానీయం కోసం క్యారెట్ జ్యూస్ బెస్ట్. శీతాకాలంలో లభించే స్ఫుటమైన, రంగురంగుల క్యారెట్లు మీ సలాడ్ ప్లేట్‌కు అందాన్ని జోడించడమే కాకుండా ఆరోగ్య టానిక్‌ను కూడా అందిస్తాయి.

క్యారెట్లలో కెరోటినాయిడ్లు, ఫ్లేవనాయిడ్లు, పాలిఅసిటిలీన్లు, విటమిన్లు, ఖనిజాలు వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. వాటి యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. క్యారెట్‌లోని బీటా-కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేస్తుంది. ముడతలను తగ్గిస్తుంది. సహజ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా క్యారెట్ జ్యూస్ తీసుకోవడం వల్ల చర్మాన్ని సహజంగా ప్రకాశవంతంగా చేయవచ్చు.

క్యారెట్లలోని పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గించి రక్త నాళాలను సడలిస్తాయి. క్యారెట్ జ్యూస్ సిస్టోలిక్ రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అయితే, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే దీనిని తీసుకోవాలి.

క్యారెట్లలో విటమిన్లు ఎ, సి, లుటీన్, జియాక్సంతిన్, కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కళ్ళను ప్రకాశవంతమైన సూర్యకాంతి, హానికరమైన కాంతి నుండి రక్షిస్తాయి. ఈ జ్యూస్ ప్రతిరోజూ తీసుకోవడం వల్ల మీ కళ్ళద్దాలను తీసేయొచ్చు. అంతేకాదు..క్యారెట్ జ్యూస్ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. శరీరానికి ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తి లభిస్తుంది. శీతాకాలంలో అనారోగ్యాన్ని దరి చేరకుండా ఉంచుతుంది. క్యారెట్లలోని కెరోటినాయిడ్లు ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడం ద్వారా కాలేయ కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి.

## 5 నెలల తర్వాత డేంజరస్ ప్లేయర్ రీ ఎంట్రీ..

దక్షిణాఫ్రికాతో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) భారత జట్టును ప్రకటించింది. ఈ సిరీస్ నవంబర్ 14న ప్రారంభమవుతుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో %ు%20 సిరీస్‌లో ఆడుతున్న శుభ్‌మాన్ గిల్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. అయితే సఫారీలతో జగనున్న ఈ సిరీస్ కోసం ఇంగ్లాండ్ టూర్‌లో గాయం కారణంగా దూరమైన స్టార్ ప్లేయర్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు.

జట్టులోకి స్లార్ ప్లేయర్ రీ ఎంట్రీ

గత జులై 23న ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో పాదానికి గాయమైన కారణంగా రిషబ్ పంత్ వెస్టిండీస్ తో జరిగిన స్వదేశీ టెస్ట్ సిరీస్ లో ఆడలేకపోయాడు. అయితే ఇప్పుడు అతను మ్యాచ్‌లు ఆడేందుకు పూర్తిగా ఫిట్‌గా ఉన్నట్లు గుర్తించిన బీసీసీఐ.. పంత్‌ను సౌతాఫ్రికా-ఎ, ఇండియా-ఎ మధ్య జరుగుతున్న రెండు అనధికారిక టెస్టులకు ఎంపిక చేసింది. దీంతో పంత్ మళ్లీ జట్టులోకి తిరిగి రాగలిగాడు. మునుపటి సిరీస్ లో జట్టులో లేని ఆకాష్ దీప్ కూడా ఇప్పుడు జట్టులోకి తిరిగి వచ్చాడు.

ఇదిలా ఉండగా, గత టెస్ట్ సిరీస్‌లో భాగమైన ఇద్దరు ఆటగాళ్లను బీసీసీఐ ఈ సారి బయటకు పంపింది. గత సిరీస్‌లో వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ ఉన్న ఎన్. జగదీశన్, ఫాస్ట్ బౌలర్ ప్రసాద్ కృష్ణను బీసీసీఐ ఈ సిరీస్ నుంచి తప్పించింది. వీరిద్దరికీ వెస్టిండీస్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. అలాగే ఇప్పుడు వారు జట్టులో స్థానం కూడా కోల్పోయారు. ఈ సిరీస్‌లో మొదటి మ్యాచ్ నవంబర్ 14 నుండి 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతుంది. రెండవ టెస్ట్ గౌహతిలోని %ూజూ% స్టేడియంలో జరుగుతుంది. ఆ తర్వాత, రెండు జట్లు వన్డే సిరీస్‌లో ఆడతాయి.

టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టు ప్రకటన

సౌతాఫ్రికాతో టెస్టులు ఆడనున్న భారత జట్టు ఇదే: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్ రెడ్డి, సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, ఆకాశ్ దీప్.



## వాటి నుంచి డబ్బే డబ్బు..

ఇవాళ విరాట్ కోహ్లీ బర్త్ డే. 37వ బర్త్ డే జరుపుకుంటున్న కోహ్లీ.. తన అవిశ్రాంత కృషి, అంకితభావంతో లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాడు. తన అద్భుతమైన ఆటతో ఎన్నో ప్రపంచ రికార్డులు సృష్టించాడు. అందుకే అతన్ని చేజ్ మాస్టర్ అని పిలుస్తారు. ప్రస్తుతం కోహ్లీ తన కెరీర్ చివరి దశలో ఉన్నాడు. అత్యంత విజయవంతమైన టెస్ట్ కెప్టెన్ అయిన కోహ్లీ, టెస్ట్, %ు%20 ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించి.. ఇప్పుడు వన్డే ప్రపంచ కప్ గెలవడంపైనే పూర్తిగా దృష్టి పెట్టాడు. ఈ చేజ్ మాస్టర్.. క్రికెట్‌కు అతీతంగా బలమైన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నాడు.

కోహ్లీ బిజినెస్ ఇన్నింగ్స్..

కోహ్లీ కేవలం క్రికెటర్ మాత్రమే కాదు.. మంచి బిజినెస్ మైండ్ ఉన్న వ్యక్తి. ఆటతో పాటు, అతను వివిధ కంపెనీలలో డబ్బు పెట్టుబడి పెట్టి పెద్ద మొత్తంలో ఆస్తిని సంపాదించాడు. అతని పెట్టుబడులు.. ఆటలో అతను ప్రదర్శించే దూరదృష్టిని ప్రతిబింబిస్తాయి. ప్రైవేట్ సర్కిల్ డేటా ప్రకారం, కోహ్లీ పెట్టుబడి పెట్టిన కీలక రంగాలు ఇక్కడ ఉన్నాయి.

ఆహార రంగంలో డబ్బు పెట్టుబడివన్8 కమ్యూన్ : 2017లో కోహ్లీ హాస్పిటాలిటీ రంగంలోకి అడుగుపెట్టాడు. అతను ప్యాషన్ హాస్పిటాలిటీ కంపెనీలో పెట్టుబడి పెట్టాడు. పెట్టుబడి పెట్టడం ద్వారా హాస్పిటాలిటీ రంగంలోకి అడుగుపెట్టాడు. ఈ కంపెనీ అతని ప్రసిద్ధ వన్8 కమ్యూన్ రెస్టారెంట్ చైన్‌ను నిర్వహిస్తుంది. ఇది అతని ప్రసిద్ధ రెస్టారెంట్ చైన్ వన్8 కమ్యూన్ను నిర్వహిస్తుంది. ఆహార ఉత్పత్తులలో, అతను సాఫ్ట్ డ్రింక్ తయారీదారు ఓషన్ డ్రింక్స్, ప్యాకేజ్డ్ ఫుడ్ కంపెనీ బ్లూ ట్రైబ్లో కూడా డబ్బు పెట్టాడు. అంతేకాకుండా ఇన్‌స్టంట్ ఫ్లేవర్డ్ కాఫీ ఉత్పత్తులను తయారుచేసే స్వాంభన్ కామర్స్‌లో కూడా ఇతను సుమారు రూ.19 కోట్లు పెట్టుబడి పెట్టాడు.

క్రీడలు %-% ఆటలలో పెట్టుబడిక్రీడలపై తనకున్న మక్కువతో, కోహ్లీ ఈ రంగంలో ప్రధానంగా పెట్టుబడులు పెట్టాడు. ముఖ్యంగా ఫుట్‌బాల్ అభిమానులకు తెలిసిన ఇండియన్ సూపర్ లీగ్ క్లబ్ గోవాలో వాటా కొనుగోలు చేయడం అతని మొదటి పెట్టుబడి. దీనితో పాటు అతనికి మొబైల్ గేమింగ్ కంపెనీ లో భాగస్వామ్య హక్కులు ఉన్నాయి. మే 2025లో వరల్డ్ బౌలింగ్ లీగ్లో కూడా పెట్టుబడి పెట్టడం అతని స్పోర్ట్స్ ఫోకస్‌ను తెలియజేస్తుంది.

ఆన్‌లైన్ రిటైల్ %-% ఫ్యాషన్ కోహ్లీ ఆన్‌లైన్ ఫ్యాషన్, రిటైల్ రంగంలో రెండు ముఖ్యమైన పెట్టుబడులు పెట్టాడు. ఒకటి తన సొంత బ్రాండ్ అయిన 2020లో కార్నర్‌స్టోన్ స్పోర్ట్స్ తో కలిసి ఈ బ్రాండ్‌లో అతను సుమారు రూ.20 కోట్లు పెట్టుబడి పెట్టాడు. ఆ తర్వాత స్పోర్ట్స్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ అయిన లో 2024 అక్టోబర్‌లో దాదాపు రూ.58 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా రిటైల్ మార్కెట్‌పై తన నమ్మకాన్ని చూపించాడు. టెక్నాలజీ %-% ఇతర రంగాలు టెక్నాలజీ రంగంలో కోహ్లీ ఒకప్పుడు దేశీయ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ అయిన కూ లో 2021లో స్వల్ప వాటాను కొనుగోలు చేశాడు. అయితే ఈ యాప్ జూలై 2024లో కార్యకలాపాలు నిలిపివేసింది. ఆర్థిక రంగంలో 2020లో అతను క్యాపిటల్ వంటి ఇతర పెద్ద పెట్టుబడిదారులతో కలిసి భీమా సంస్థ గో డిజిట్‌లో పెట్టుబడి పెట్టాడు. ఈ కంపెనీ మే 2024లో ను కూడా ప్రారంభించింది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.